5వ పాఠము: దేవుని ప్రవక్తలు

A. సాధారణ ప్రత్యక్షత మరియు ప్రత్యేక ప్రత్యక్షత

1. సాధారణ ప్రత్యక్షత అనగా ఏమి? కీర్తన 19:1; రోమీయులకు 1:20
2. ప్రకృతిలో సమయము గడుపుచున్నప్పుడు మన సృష్టికర్తయైన దేవుని సన్నిధిని మీరు అనుభవించిన సందర్భమును పంచుకొనుడి.
3. దేవుని ప్రవక్తల ద్వారా ప్రత్యేక ప్రత్యక్షత పొందకుండానే, సాధారణ ప్రత్యక్షత ద్వారామాత్రమే ఒక వ్యక్తి దేవుని యొద్దకు వచ్చి రక్షణ పొందుట సాధ్యమేనా? (రోమీయులకు 2:14-16)
4. హెబ్రీయులకు వ్రాసిన పత్రిక రచయిత ప్రత్యేక ప్రత్యక్షతను ఏ విధముగా వర్ణించుచున్నాడు? హెబ్రీయులకు 1:1-3
5. సాధారణ ప్రత్యక్షత ద్వారా మనము దేవుని గురించి తెలిసికొనగలిగినప్పుడు, ఆయన ప్రేమగల స్వభావమును, మన జీవితముల కొరకు ఆయన ప్రణాళికను తెలియజేయు ప్రత్యేక ప్రత్యక్షతను దేవుడు ఎందుకు అనుగ్రహించుచున్నాడు? (కీర్తన 119:105)

B. ప్రత్యేక ప్రత్యక్షత ఏ విధముగా జరుగును

1. పత్మాసు ద్వీపములో తాను పొందిన ప్రత్యేక ప్రత్యక్షత ప్రక్రియను అపొస్తలుడైన యోహాను ఏ విధముగా వర్ణించెను? ప్రకటన 1:1-2, 10-13
2. ప్రత్యేక ప్రత్యక్షత కలిగే విధానమును గూర్చి అహరోనుకును మిర్యాముకును ప్రభువైన యెహోవా ఏ సాక్ష్యము ఇచ్చెను? సంఖ్యాకాండము 12:6-8ఎ
3. దర్శనములు, కలలు కాక దేవుడు మానవ కుటుంబమునకు ప్రత్యేక ప్రత్యక్షతను అనుగ్రహించిన ఇతర విధానములు ఏవి? నిర్గమకాండము 3:1-6; లూకా 1:26-28; యోహాను 1:14-18 మొదలైనవి.
4. తాము పొందిన ప్రత్యేక ప్రత్యక్షతలను వ్రాసి ఉంచవలెనని దేవుడు తన ప్రవక్తలకు ఎందుకు ప్రేరణ కలుగజేసెను? (ప్రకటన 1:19; యోహాను 20:30-31; 1 కొరింథీయులకు 10:11 మొదలైనవి.)
5. పరిశుద్ధాత్మచేత ప్రేరేపింపబడి, లేఖనములను గూర్చి అపొస్తలుడైన పౌలు ఏ ధైర్యమైన ప్రకటనలు చేసెను? 2 తిమోతికి 3:14-17
6. తాను పుట్టక వేల సంవత్సరముల క్రితము జరిగిన సృష్టి వృత్తాంతమును ప్రవక్తయైన మోషే ఖచ్చితముగా ఏ విధముగా వ్రాయగలిగెను? (2 పేతురు 1:19-21)
7. సంఘటనలు జరిగిన దశాబ్దముల తరువాత సువార్త రచయితలు యేసు జీవితమును, బోధలను గూర్చి ఖచ్చితమైన వృత్తాంతములను ఏ విధముగా వ్రాయగలిగిరి? 1 యోహాను 1:1-3; లూకా 1:1-3

C. పరిశుద్ధ లేఖనముల అమూల్యమైన వరము

1. పరిశుద్ధ లేఖనముల అమూల్యమైన వరమును కీర్తనకర్తయైన దావీదు ఏ విధముగా వర్ణించెను? కీర్తన 19:7-10
2. పరిశుద్ధ లేఖనముల అమూల్యమైన వరమును ప్రవక్తయైన యిర్మీయా ఏ విధముగా వర్ణించెను? యిర్మీయా 15:16
3. దేవుని నుండి వచ్చిన ప్రత్యేక ప్రత్యక్షతగా బైబిలు అమూల్యమైన వరమని మీరు ఎప్పటి నుండి గ్రహించి దానిని విలువైనదిగా భావించుచున్నారు?
4. పరిశుద్ధ లేఖనములలోని ఏ భాగము మీకు ప్రత్యేకముగా అర్థవంతమైనదిగా అనిపించుచున్నది?